మేడారం జాతర కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 17 : మేడారంలో జరిగే సమ్మక్క – సారలమ్మ జాతర కోసం ఈనెల 18 నుంచి 25 తేదీ వరకు ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ సోలమాన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా రీజియన్ నుంచి 365 ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఈ సౌకర్యాన్ని భక్తులు సద్వినియోగం చేసుకొని అమ్మవార్ల దర్శనం చేసుకోవాలని కోరారు.

నాణ్యత పాటించాలి

నార్నూర్, ఫిబ్రవరి17: సీసీరోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని ఆదివాసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి పెందోర్ సంతోష్ సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు. గాదిగూడ మండలం దాబా(కే) పంచాయతీ పరిధిలోని పూనగూడలో శనివారం గ్రామపెద్దల ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సీసీరోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపించకుండా చూడాలన్నారు. పెందోర్ రమేశ్‌పటేల్, మెస్రం జంగు, జుగ్నాక దేవ్‌రావు, కుడ్మెత మాదోరావు, పూసం జలపత్, కాంట్రాక్టర్ మనోహర్, పెందోర్ కిషన్ ఉన్నారు.

కూలీలకు ఉపాధి కల్పించాలి

ఇచ్చోడ, ఫిబ్రవరి 17 : ఉపాధి హామీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. శనివారం బోరిగామ, ఇచ్చోడ గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ 100 రోజులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏపీవో నరేశ్ గౌడ్, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

ఎస్సీలకు డీసీసీ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలి

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 17: కాంగ్రెస్ పార్టీ డీసీసీ జిల్లా అధ్యక్ష పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారికి ఇవ్వాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు సోన్‌కాంబ్లే జితేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు సోమోరే నాగోరావ్, టీపీసీసీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ ప్రశాంత్, సీనియర్ నాయకులు ప్రకాశ్, దయానంద్, నవీన్, ఉమేశ్ పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్స్ దుకాణంలో చోరీ

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 17 : ఆదిలాబాద్‌లోని వాఘ్మారే ఎలక్ట్రికల్స్ దుకాణంలో శుక్రవారం రాత్రి దొంగలు పడి రూ.5 లక్షల విలువ గల రాగి తీగలను ఎత్తుకెళ్లారు. దుకాణ యజమాని శ్రీమంత్ వాఘ్మారే మాట్లాడుతూ శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో దుకాణం మూసి వేసి ఇంటికి వెళ్లిపోయానని తెలిపారు. ఉదయం తాను వాకింగ్ చేస్తున్న సమయంలో పక్క హోటల్ యజమాని షాపు షెటర్ ఓపెన్ ఉండడంతో ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. ఇక్కడ వచ్చి చూడగా దుకాణంలోని రాగి తీగలను ఎత్తికెళ్లినట్లు తెలిసింది. కొత్త రాగి వైర్లు 3 క్వింటాళ్ల వరకు ఉంటుందని, 40 నుంచి 50 కిలోల వరకు పాత రాగి వైర్లు ఉండేవని తెలిపారు. దాని విలువ రూ.5 లక్షల ఉంటుందన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, త్వరగా దొంగలను పట్టుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All
మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును
★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957
ప్లాట్లు కొనబడును
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886
CHANGE OF NAME
★I, MAHABOOB ALI MD, S/o. GOUSE ALI MOHAMMAD (Old name) R/o H.No. 12-53/1, Mastan Guda, Luxettipet, Mandal: Luxettipet, Dist: Mancherial, I have changed my name as MEHBOOB ALI SHERALI S/O GOUSE ALI MOHAMMAD (New Name).
NTK-311101
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

ఉట్నూర్: రమేశ్‌కు కేక్ తినిపిస్తున్న ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్

ఇచ్చోడ: కేక్ కట్ చేస్తున్న మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి

• ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ • ఘనంగా బీఆర్ఎస్ అధినేత జన్మదిన వేడుకలు

ఇచ్చోడ : సిరికొండలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుడిహత్నూర్‌లో..

ఇంద్రవెల్లి: కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జైనథ్: బేలలో ...

ఉట్నూర్, ఫిబ్రవరి 17: తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కందుకూరి రమేశ్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాలాజీ, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, రమేశ్, భరత్, రాజగోపాల్, సోనేరావ్, భూమన్న పాల్గొన్నారు.

ఇచ్చోడ, ఫిబ్రవరి 17 : కేసీఆర్ నాయకత్వంలో రైతుబంధు, 24 గంటల ఉచిత కరెంట్, నీళ్లు ఇచ్చి రైతుల జీవితాల్లో వెలుగులు నింపాడని ముక్రా(కే) మాజీ సర్పంచ్ గాడ్గె మీనాక్షి అన్నారు. ముక్రా(కే) గ్రామంలో రైతులు పంట పొలాల మధ్య బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏనుగుల కృష్ణారెడ్డి కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గాడ్గె సుభాష్, నాయకులు గణేశ్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

సిరికొండలో..

సిరికొండలోని గాంధీ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటన్న, బీఆర్ఎస్ నాయకులు రాజన్న, కంచం లక్ష్మణ్, లస్మన్న, ప్రకాశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్, ఫిబ్రవరి 17 : గుడిహత్నూర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏఎంసీ మాజీ చైర్మన్ జీ తిరుమల్‌గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్ ముండె, నాయకులు జాదవ్ రమేశ్, ఎండీ గఫార్, జంగు, దేవన్న, పాటిల్ రాందాస్, పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో మండల యువజన సంఘం అధ్యక్షుడు డుబ్బుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చట్ల విలాస్, బీఆర్ఎస్ నాయకులు మధుకర్, వినోద్, సురేశ్, రమణ, ప్రశాంత్, యువకులు పాల్గొన్నారు.

నార్నూర్‌లో..

నార్నూర్, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలోని గాంధీచౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ దుర్గే కాంతారావ్, మాజీ సర్పంచ్ రాథోడ్ విష్ణు, మండలాధ్యక్షుడు మెస్రం హన్మంత్‌రావ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఖాసీం, పట్టణాధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్, ఉపాధ్యక్షుడు రాథోడ్ శివాజీ, మహిళా సంఘం సభ్యురాలు రాథోడ్ దేవుకాబాయి, చంద్రశేఖర్, షేక్ దాదేఅలీ, మసూద్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లిలో..

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కనక తుకారాం, పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబ్దుల్ అమ్జద్, ఎంపీటీసీ మడావి భీంరావ్, మండల కోఆప్షన్ సభ్యుడు మిర్జా జిలానీ బేగ్, మాజీ వైస్ ఎంపీపీలు పడ్వాల్ గోపాల్‌సింగ్, విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ సుంకట్‌రావ్, మాజీ ఎంపీటీసీ కనక హనుమంత్‌రావ్, నాయకులు గణేశ్‌టేహేరే, శివాజీ, నవాబ్‌బేగ్, శ్యామ్‌కేంద్రే, రాంనివాస్, బాల్‌సింగ్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

నార్నూర్: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఉట్నూర్‌రూరల్: హస్నాపూర్‌లో ...

తాంసి: సాయిలింగి వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జైనథ్(బేల), ఫిబ్రవరి 17 : బేలలోని జడ్పీటీసీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం బెదోడ గ్రామంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు, ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, గంభీర్ ఠాక్రే, సతీశ్ పవార్, మాస్క్ తేజ్‌రావ్, ఇంద్రశేఖర్, జక్కుల మధుకర్, మధుకర్, విపిన్ కోడె, శుభం, సునీల్, వైద్య కిషన్‌రావ్ పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 17 : హస్నాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు అజయ్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పులిమడుగు గ్రామంలో సోషల్ మీడియా నాయకుడు బాబా శ్యాం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

తాంసి(తలమడుగు), ఫిబ్రవరి 17 : తలమడుగు, తాంసి మండలాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం సాయిలింగి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సురకుంటి మంజులా శ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ముచ్చ రేఖారఘు, బీఆర్ఎస్ నాయకులు రత్న ప్రకాశ్, కేదారేశ్వర్ రెడ్డి, ప్రకాశ్, అభిరాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, మండల కన్వీనర్ తోట వెంకటేశ్, అరుణ్‌కుమార్, దేవరావ్, ఆశన్న యాదవ్, గంగాధర్, సురేందర్, లక్ష్మీపతి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మేళాకు ఎంపిక

బోథ్, ఫిబ్రవరి 17 : కన్గుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నల్ల రచన రూపొందించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మేళాకు ఎంపికైంది. ప్రాజెక్టు రూపొందించడానికి సదరు విద్యార్థికి గైడ్ టీచర్‌గా సామాన్య శాస్త్ర ఉపాధ్యాయుడు నిఖిలేశ్ తోడ్పాటు అందించారు. పాజెక్టు తయారు చేసిన విద్యార్థినితో పాటు గైడ్ టీచర్‌ను మండల నోడల్ అధికారి ఈదాపు పోశెట్టి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

మండల స్థాయి సైన్స్ క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

బోథ్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నిర్వహించిన సైన్స్ క్విజ్ పోటీల్లో కన్గుట్ట విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈదాపు అంజిత్, షేక్ తానిషా ప్రథమ స్థానంలో నిలిచారు. వీరిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

నేడు గిరిజన గురుకులాల సీవోఈ పరీక్ష

ఇచ్చోడ, ఫిబ్రవరి 17 : తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిభ జూనియర్ కళాశాలల్లో 2024–25 విద్యా సంవత్సరానికి ప్రవేశం కోసం ఈ నెల 18న ప్రవేశ పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లా అభ్యర్థులు వారి హాల్‌టికెట్లలో అడ్రస్ ఆదిలాబాద్ జిల్లా బదులు కుమ్రం ఆసిఫాబాద్ జిల్లాగా పొరపాటున ముద్రించబడిందని, అందరూ కూడా ఆదిలాబాద్ జిల్లా, ఇచ్చోడ అని గమనించాలని పేర్కొన్నారు. ఇచ్చోడ బాలుర కేంద్రంలో 560 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షా కేంద్రానికి ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలని, బ్లూ లేదా బ్లాక్ పెన్ను, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9490957300 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

తాంసి, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాంసి పూర్వ విద్యార్థి పాటిల్ నాగోరావ్ జూనియర్ లెక్చరర్ గ్రంథాలయానికి పుస్తకాలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివితేనే సంస్కృతి సాంప్రదాయాలు తెలుస్తాయని అన్నారు. అనంతరం నాగోరావ్ లైబ్రరీ పుస్తకాలు విరాళంగా అందించడంతో వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్, శ్రీనివాస్, అమరేందర్, ఉమా మహేశ్, పవన్ పాల్గొన్నారు.

హమాలీలకు లేబర్ కార్డు మంజూరు చేయాలి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 17 : హమాలీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని క్రాంతికారి హమాలీ లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీ అడ్వైజర్ సంతోష్ డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడారు. ఇతర రాష్ట్రం నుంచి వస్తున్న లేబర్లకు కాకుండా స్థానిక హమాలీలకు పని కల్పించాలన్నారు. ప్రతి కార్మికుడికి లేబర్ కార్డు మంజూరు చేయాలని, కలెక్టర్ దృష్టికి హమాలీల సమస్యలను తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. సమావేశంలో సభ్యులు పాల్గొన్నారు.

సమతుల ఆహారం తీసుకోవాలి

బోథ్, ఫిబ్రవరి 17: విద్యార్థులు సమతుల ఆహారం తీసుకోవాలని డాక్టర్లు వీణాసాగర్, స్వప్న సూచించారు. శనివారం ధన్నూర్ (బీ) గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు రక్త పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. హెచ్ఎం రాజు, ఫార్మాసిస్టు ఓం ప్రకాశ్, ఏఎన్ఎంలు సుజాత, సవిత, ఆశ కార్యకర్తలు సుజాత, కృష్ణవేణి, కళావతి పాల్గొన్నారు.

నాగోబా వద్ద భక్తుల సందడి

నాగోబాను దర్శించుకుంటున్న భక్తులు

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 17: కేస్లాపూర్ నాగోబా దర్శనానికి ఉమ్మడి జిల్లాతో పాటు ఆయా మండలాల నుంచి ప్రజలు తరలివచ్చారు. ఆలయంలో పూజలు చేసి నాగోబాను దర్శించుకున్నారు. జాతరలో ఏర్పాటు చేసిన వివిధ రకాల దుకాణాలతో పాటు పరిసరాల ప్రాంతాలు భక్తజనంతో రద్దీగా కనిపించాయి. నాగోబా దర్శనానికి భక్తులు బారులు తీరి దర్శించుకున్నారు. అధికారికంగా జాతర ముగిసినందుకు వివిధ రకాల దుకాణాలతో పాటు రంగుల రాట్నాలను తొలగించారు.

నేడు హుండీ లెక్కింపు

నాగోబా హుండీ లెక్కింపు ఆదివారం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రాజ మౌళి, మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్‌పటేల్ తెలిపారు. నాగోబా ఆలయంలో ఆదివారం ఉదయం 10గంటలకు హుండీ లెక్కింపు ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. మెస్రం వంశీయులతో పాటు ఐటీడీఏ, రెవెన్యూ, దేవాదాయ, పోలీస్ శాఖ, నాగోబా ఆలయ కమిటీ సమక్షంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

వివేక జ్యోతి జిల్లా స్థాయి పోటీ పరీక్ష

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 17: స్వామి వివేకానంద రామకృష్ణ మఠాన్ని స్థాపించి 125 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయి విజేతలకు వివేకానంద భారత జాతికి నా హితవు అనే పుస్తకంపై జిల్లా స్థాయిలో పోటీ పరీక్షను సేవా సమితి కార్యాలయంలో నిర్వహించారు. ఈ పోటీలో జైనథ్, తాంసి, తలమడుగు, బేల, ఆదిలాబాద్, భీంపూర్, ఆదిలాబాద్ మండలాల 40 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్ష అనంతరం విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షుడు ఆరె భూమన్న మాట్లాడుతూ ఈ పుస్తకం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, శ్రద్ధ, త్యాగం, సేవాభావాలతో పాటు దేశభక్తి పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. తర్వాత పోటీ పరీక్ష ప్రశ్న పత్రాలు విడుదల చేశారు. విజేతలకు త్వరలో బహుమతుల ప్రదానం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి కోరెడ్డి లెనిన్, జాయింట్ సెక్రటరీ లస్మయ్య, సభ్యులు హన్మాండ్లు, శ్రీధర్, ఉపాధ్యాయులు, పీఆర్టీయూ జనరల్ సెక్రటరీ రవీందర్, నర్సింహులు, మధు, సంగీత పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన నాయకులు

ఎదులాపురం, ఫిబ్రవరి 17 : ఇటీవల మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎండీ ఖమర్ అహ్మద్‌ను శనివారం జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతపత్రం ఇచ్చారు. కొత్తగా నిర్మిస్తున్న చిరువ్యాపారుల షాపులలో 5 శాతం దివ్యాంగులకు కేటాయించాలని, డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు, మున్సిపల్ పరధిలోని ఖాళీ స్థలాల్లో షాపులు నిర్మించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు బావునే నగేశ్, ఉపాధ్యక్షుడు మోహన్, పట్టణ గౌరవాధ్యక్షుడు సయ్యద్ హంజ, పట్టణ కార్యదర్శి సంతోష్, ఉపాధ్యక్షుడు అప్సర్ ఉన్నారు.

భీంపూర్ ఎస్ఐగా ప్రదీప్‌కుమార్

భీంపూర్, ఫిబ్రవరి 17: భీంపూర్ ఎస్ఐగా ప్రదీప్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనను స్థానిక నాయకులు, వివిధ శాఖల సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఇక్కడ ఎస్ఐగా పని చేస్తున్న లాల్‌సింగ్‌నాయక్ బదిలీపై వెళ్తున్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

బోథ్, ఫిబ్రవరి 17: బోథ్ నియోజకవర్గ కేంద్రంతో పాటు సొనాలలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో శనివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి విన్నవించారు. రూ. 50 లక్షల చొప్పున రెండు చోట్లకు కలిపి రూ కోటి మంజూరు చేయాలని కోరారు. స్పందించిన మంత్రి వెంటనే సీఈతో మాట్లాడి నిధులు మంజూరు చేయాలని ఆదేశించినట్లు ఎంపీపీ తెలిపారు. భీంపూర్ జడ్పీటీసీ సభ్యుడు కుమ్ర సుధాకర్ ఉన్నారు.

మంత్రి కోమటిరెడ్డికి వినతి పత్రం ఇస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ , ఎంపీపీ తుల శ్రీనివాస్

హోంగార్డు చేస్తూనే..కానిస్టేబుల్ ఉద్యోగం

కానిస్టేబుల్‌ను సన్మానిస్తున్న జైలు సిబ్బంది

ఎదులాపురం, ఫిబ్రవరి 17 : జైనథ్ మండలానికి చెందిన లలిత జిల్లా జైలులో హోంగార్డు ఉద్యోగం చేస్తూనే.. కానిస్టేబుల్ ఉద్యోగం సాధించడం అభినందనీమని జిల్లా జైలు పర్యవేక్షణ అధికారి అశోక్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా జైలులో కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించిన లలితకు జైలు సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

108లో ప్రసవం

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 17: కేస్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కేస్లాగూడ(జీ) గ్రామానికి చెందిన సిడాం నీలాబాయి శనివారం పురిటినొప్పులతో బాధపడుతుండడంతో కుటుంబీకులు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి వైద్య సిబ్బంది ఆమెను జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించాలని సూచించారు. దీంతో 108 అంబులెన్స్‌లో సిడాం నీలాబాయిని రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రసవించి ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చింది. మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు తరలించి తల్లీబిడ్డకు వైద్యం అందిస్తున్నారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది సాయినాథ్, ఆత్రం అశోక్, లఖన్‌సింగ్ తెలిపారు. కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

మొరం టిప్పర్లు, జేసీబీల పట్టివేత

గుడిహత్నూర్,ఫిబ్రవరి17: ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తీసుకెళ్తున్న టిప్పర్లు, జేసీబీలను శనివారం రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టుకున్నారు. గుడిహత్నూర్ మండలంలోని చింతాగూడ సమీపంలోని వైజాపూర్ శివారులో అక్రమంగా మొరం తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఆర్ఐ అరుణ్ క్వారీకి వెళ్లాడు. ఆరు టిప్పర్లు, జేసీబీలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న మైనింగ్ ఆర్ఐ ఆనంద్ అక్కడికి చేరుకొని వాటిని సీజ్ చేశారు. జరిమానా కట్టిన తర్వాత వాటిని వదిలివేస్తామని మైనింగ్ ఆర్ఐ ఆనంద్ తెలిపారు.

ఇల్లు దగ్ధం

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 17: ఆలీగూడ గ్రామంలో మడావి చందు ఇల్లు శుక్రవారం రాత్రి దీపం కారణంగా దగ్ధమైంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి ఇంట్లో దీపం పెట్టుకొని కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో ఎలుకలు దీపంను పడేయడంతో దుస్తులకు అంటుకొని మంటలు చెలరేగాయి. నిద్రలేచి స్థానికులతో కలిసి మంటలు ఆర్పివేయడంతో చుట్టూపక్కల ఇండ్లకు అగ్ని పాకలేదు. ఇంట్లో దుస్తులు, సామగ్రి, కాలి బూడిద అయి రూ.లక్ష వరకు ఆస్థి నష్ట జరిగింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకున్నారు.

33వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

ఎదులాపురం, ఫిబ్రవరి 17 : ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ వరకు రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద రైల్వే సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 33వ రో